# సీను నిజాయతి

• శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి •

"నాకు అర్థంకాక అడుగుతాను, బోర్డు కట్టినతర్వాత మడిగట్టుకుని కూర్చోవాలంటె యెట్లాకుదురుతుందండి" అన్నది సుజాత లోపలవున్న అక్కసులో సగాకిని పైకిరానిస్తూ

"చూస్తూ చూస్తూ పచ్చిఅబద్ధాలు ఆడాలంటె నోరాడటంలేదు బోర్డుకట్టింది గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటానికి అనుకున్నావా మరి వస్తుంది సమయము" అన్నాడు సీను సమాధానపూర్వకంగా

ఇలాంటిరకపు సమాధానాలు అదివరకు యెన్నో చెప్పటమయినాయి సుజాత మనస్సుకు వకటీ సంతృప్తి కలిగించలేదు నిక్షేపంలాంటి వుద్యోగం మానేశాడు "ఎంతకష్టం యీ రోజుల్లో వుద్యోగం దొరకటం" అంటూ నలుగురు కాకి పొడిచినట్లు పొడిచారు ఎవరేమన్నా తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు

సీను యింటికి యెంతమందివచ్చినా "ఆ కేసులో యీ మాట నేను చెప్పను. యీ కేసులో ఆమాట నేను అనలేను. అట్లా నువ్వు చెప్పమంటే చెప్పి అబద్ధంఆడతానా. నువ్వు చెప్పిన మాటలను నేనే నమ్మటంలేదు ఆ సాక్ష్యం విషయంలో అబద్ధాలు ఆడుతున్నాడని నాకు అనుమానంగావుంది కేసుగెలుస్తుందని యీ విధంగా చెప్పమంటారా" అంటూ చెప్పి వచ్చినవాళ్లందర్నీ పంపించేస్తూ వచ్చాడు వచ్చిన పెద్దమనుష్యులు తలొకమాటా అనుకుంటూ వెళ్ళిపోతున్నారు

ఉషఃకాంతి నలువైపుల విరజిమ్ముకుంటూ వస్తోంది సీనుకు యేవో ఆలోచనలు తట్టుతున్నాయి తన మనస్సులో యేదో మెరుపు మెరిసినట్లనిపిస్తోంది తన సిద్ధాంతం నిజమేనని రుజువు చెయ్యగలనని యేదో ధైర్యం వచ్చినట్లు అనిపించింది సరిగ్గా తొమ్మిది కొట్టింది గోడ గడియారము సూర్య కిరణాలు మంచును చీల్చుకుని బైటకు వచ్చేస్తున్నాయి సుజాత సీనుదగ్గరకు వచ్చి కూర్చుంది

"ఏమిటి యివ్వాళ యేదో తమాషాగా వున్నట్లు కనబడుతున్నారు" అన్నది సుజాత ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ

సీను యేదో సమాధానం చెప్పడానికి సంసిద్ధుడయినట్లు కనిపించాడు.

వెంటనే గాట్టిగా తలుపు చప్పుడయింది.

"రక్షించాలి దండాలండిబాబు" అన్నాడు ఒక వ్యక్తి వీధిలోంచి పరుగెత్తుకుంటూ వస్తూ

సీను గాభరా పడిపోయాడు. సుజాతకు ఆశ్చర్యం కంటె, భయము యెక్కువయింది

"బాబు నాకొడుకు కూనీచెయ్యలేదు రక్షించాలి" అంటూ ఒక ఆడమనిషి కూడ ఏడుస్తూ సీను యింట్లోకి వస్తోంది.

సీను తత్తరపడిపోతున్నాడు సుజాత గ్రుడ్లు అప్పచెప్పి కూర్చుంది

"బాబుగారు మా అబ్బాయి కూనీ చెయ్యలేదు ఆ శంకరయ్యగారికి ఆ సూరయ్యగారికి మొదటినుంచి విరోధమండి ఇంత డబ్బుంది కాబట్టి, యెవరికో శంకరంగారు డబ్బిచ్చి, ఆ సూరయ్యగార్ని చంపించాడండి ఆ నేరం కాస్త మావాడిమీద పెట్టేశారు మావాడికేమి తెలియదండి అన్యాయంగా పోలీసులు మా వాడిని పట్టుకెళ్లారు రక్షించాలి" అంటూ వకటే ధోరణిలో యేడుస్తూ యేకరువు పెట్టాడు ఆ వ్యక్తి కేసు విషయము

సీను మనస్సు పరి పరి విధాల పోతోంది ఇంతలో రామేశం వచ్చి, "యిదియదార్థమైన కేసు నేనే నీదగ్గరకుపంపాను నీ సిద్ధాంతానికిసరిపోయినకేసు" అన్నాడుముక్తసరిగా.

థేంక్సు అనే పదంతో యీ కేసును సీను స్వీకరించాడు సుజాత ముఖం చేటంత అయింది

మర్నాడు సాక్ష్యం అంతా తీసుకున్నాడు సీను

శంకరం సూరయ్యను కూనీ చేస్తే డబ్బిస్తానన్నట్లు ప్రత్యక్షసాక్ష్యం కూడా దొరికింది.

జడ్జీగారు తీర్పు యిచ్చారు "ముద్దాయే సూరయ్యను చంపినట్లు రుజువు చెయ్యగల సాక్ష్యం యేదీ లేనందువలన బేషరతుగా సదరు ముద్దాయిని విడుదల చెయ్యటమైనది" అంటూ

సీను సంతోషానికి అంతు లేకపోయింది సుజాత సంతోషం పట్టలేకపోతోంది

"బాబు క్షమించాలి యీ వెయ్యి రూపాయలు తీసుకోండి నా ప్రాణాన్ని కాపాడారు ఇక నా జీవితంలో నేను కూనీ చెయ్యను" అంటూ ఆ ముద్దాయి సీను కాళ్ళ మీద పడ్డాడు

కోర్టులో యెవరిముఖం యెవరు చూస్తున్నారో యెవరికీ అర్థంకాలే. ★